జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ




సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం 19 ఏప్రిల్ 2026 పేజీలు : 14



2 లో..

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### "సంక్షేమ వారోత్సవాన్ని" నిర్వహించేందుకు

# అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి ప్రతినిధి):

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 20 నుండి 26 వరకు "సంక్షేమ వారోత్సవాన్ని" నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న "సంక్షేమ వారోత్సవం " పై హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ఇదే విషయంపై సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం వారం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహించేందుకు షెడ్యూల్ రూపొందించాలని చెప్పారు. ముఖ్యంగా అన్ని సంక్షేమ విద్య




సంస్థల విద్యార్థులకు క్విజ్, డిబేట్, డ్రాయింగ్, పెయింటింగ్ నిర్వహించాలని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలలో పెయింటింగ్ వేయించాలన్నారు. ఈ నెల 20న అన్ని సంక్షేమ విద్యాసంస్థల్లో కిచెన్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని,కిచెన్ క్లీనింగ్ పై ప్రతిజ్ఞ చేయించాలన్నారు. రిపేర్లకు సంబంధించి అంచనాలతో సహా సోమవారం లోపు వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ...మిగతా 2లో



2 లో..

## హౌస్ లిస్టింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లాలో జన గణన 2027 కార్యక్రమంలో భాగంగా మొదటి విడత శిక్షణా కార్యక్రమము జడ్.పి.హెచ్.ఎస్, నూతనకల్ లో నిర్వహించగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరై జన గణన నిర్వహించే న్యూమరేటర్స్, సూపర్వైజర్స్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని తగు సూచనలు జారీ చేశారు.



2

## "ప్రజాజ్యోతి' ' కధనానికి స్పందన...!

'వెట్టి' చెర వీడిన...చిన్నారి చె(చి)న్నయ్య పలువురిపై కేసు నమోదు

### సంక్షేమ వారం సమర్థవంతంగా

# నిర్వహించాలి: సీఎస్

2



## పాల్వాయి స్రవంతి జన్మదిన వేడుకలు

నాంపల్లి,ఏప్రిల్,17(ప్రజాజ్యోతి):మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకురాలు పాల్వాయి స్రవంతి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ యువ నాయకులు నాంపల్లి సంజీవ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఆలేరు ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి )**

యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలంలోని మాటూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ జనే సిద్దులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుకాలం పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించాలన్నారు. నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇల్లెందుల మల్లేష్, ఉపసర్పంచ్ రాములు , గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ యాదగిరి, నరసయ్య, గణేష్ ,రవి ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# హౌస్ లిస్టింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**తుంగతుర్తి, ఏప్రిల్ 18,(ప్రజా జ్యోతి):**

జిల్లాలో జన గణన 2027 కార్యక్రమంలో భాగంగా మొదటి విడత శిక్షణా కార్యక్రమము జడ్.పి.హెచ్.ఎస్, నూతనకల్ లో నిర్వహించగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరై జన గణన నిర్వహించే ఎన్యూమరేటర్స్, సూపర్వైజర్స్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని తగు సూచనలు జారీ చేశారు. మొదట విడతగా హౌస్ లిస్టింగ్ చేయవలసి ఉన్నందున ఏ ఒక్క నివాస గృహము కూడా వదిలిపెట్టకుండా ప్రతి వీధిలో ఆ చివరి నుండి ఈ చివరి వరకు మధ్యలో గృహాలను వదిలేయకుండా హౌస్ లిస్టింగ్ పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సి ఎం ఎం ఎస్ పోర్టల్ నందు మొబైల్ అప్లికేషన్ ద్వారా పూర్తిచేయాలని అన్నారు. అనంతరం ఆశా వర్కర్లతో మాట్లాడి గ్రామములో ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసు కున్నారు. గ్రామములో అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# "ప్రజాజ్యోతి" కథనానికి స్పందన...!

## 'వెట్టి' చెర వీడిన...చిన్నారి చె(చి)న్నయ్య పలువురిపై కేసు నమోదు

**దామరచర్ల, ఏప్రిల్ 18,( ప్రజాజ్యోతి ):**

అంగట్లో సరుకులా 'వెట్టి' కోసం అమ్ముకం పాలైన చిన్నారి చెన్నయ్య ఉదంతం పై 'ప్రజాజ్యోతి' పత్రికలో శుక్రవారం





ప్రజాజ్యోతి

బాతులు కాసేందుకు బాల్యాన్ని బుగ్గి చేస్తున్నారు...!

70 వేలకు వినుకొండ కు చెందిన చిన్నారిని కొనుగోలు...?

మరో 15 మంది చిన్నారులను భిక్షాటన కోసం ముఠా లకు విక్రయించారంటూ ఆరోపణలు

వెలువడిన "బాతులు కాసేందుకు బాల్యాన్ని బుగ్గి చేస్తున్నారు..!" కథనంపై ఐ సి డి ఎస్, పోలీస్ అధికారులు స్పందించారు. శనివారం దామరచర్ల మండలం బాలాజీ నగర్ తండాకు చేరుకొని చిన్నారి చెన్నయ్యను వెట్టి చాకిరి నుండి రక్షించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ దిలావర్పూర్ సెక్టార్ సూపర్వైజర్ విజయ ఫిర్యాదు మేరకు ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా, గూడూరు మండలం సీతారాంపురం కు చెందిన బాతుల వ్యాపారి కట్ట ఆదినారాయణ తన బాతుల మందను కాసేందుకు వినుకొండకు చెందిన కోల శివ, శారద దంపతుల కుమారుడైన 9 సంవత్సరాల బాలుడు కోల చెన్నయ్యను 36వేల రూపాయలకు కొనుగోలు చేసి తీసుకొచ్చినట్లు తెలిపారు. బాల కార్మిక హక్కుల చట్ట ప్రకారం మైనర్లను పనిలో పెట్టుకున్న, అక్రమ పద్ధతిలో దత్తత తీసుకున్న, విక్రయాలు జరిపినా నేరం కాబట్టి బాలున్ని కొనుగోలు చేసిన బాతుల మంద యజమాని ఆదినారాయణ, బాలున్ని అమ్మిన తల్లిదండ్రులు శివ, శారదాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలంటూ వాడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలుడ్ని జిల్లాలోని సంరక్షణ కేంద్రానికి తరలించినట్లు ఐసిడిఎస్ అధికారులు తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు బాతుల వ్యాపారి ఆదినారాయణ, చిన్నారి తల్లిదండ్రుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వాడపల్లి ఎస్సై ఎనుముల శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కాగా శనివారం సూర్యాపేట జిల్లా అనంతగిరి లో కూడా బాతుల వ్యాపారుల వద్ద ఏడు సంవత్సరాల మైనర్ బాలిక వెట్టి చాకిరీ చేస్తూ దొరికిపోవడం వెలుగులోకి వచ్చింది. అధికారులు మరింత లోతుగా విచారిస్తే బాతుల వ్యాపారుల వద్ద కొనుగోలు చేయబడి వెట్టి లో మగ్గుతున్న మైనర్లు మరి కొంతమంది వెలుగు చూసే అవకాశం ఉందని, అధికారులు ఆ దిశగా ప్రయత్నం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# సంక్షేమ వారం సమర్థవంతంగా నిర్వహించాలి: సీఎస్

**భువనగిరి ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి న్యూస్):**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారం సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సూచించారు. శనివారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా గురుకులాలు, వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు, మరమ్మత్తులు చేపట్టాలని, విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, విద్యా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశాలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ జిల్లాలోని 85 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాల్లో పారిశుద్ధ్యం, మరమ్మత్తులు, విద్యార్థుల పోటీలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అధికారుల సమన్వయంతో సంక్షేమ వారం విజయవంతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జయమ్మ, డీఆర్డీఓ నాగిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్యాంసుందర్, బీసీ అభివృద్ధి అధికారి సాహితీ, ఎంపీడీవోలు, గృహ నిర్మాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "సంక్షేమ వారోత్సవాన్ని" నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

వినూత్నంగా అన్ని సంక్షేమ విద్యాసంస్థల్లో సోలార్ ఏర్పాటు, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ ఏర్పాటుకు ప్రయత్నం చేయాలన్నారు. అలాగే విద్యార్థులలో నైపుణ్యాల అభివృద్ధిలో భాగంగా కెరీర్ కౌన్సిలింగ్ కు సంబంధించి కార్యక్రమాలు చేపట్టాలని, వారం రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల ఫోటోలను ఎప్పటికప్పుడు పంపించాలని ప్రతిరోజు 3 గంటల లోపు పంపించాలని, వచ్చే సంవత్సరం విద్యార్థుల యూనిఫామ్ కోసం ఇప్పుడే కొలతలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సంక్షేమ వారోత్సవాల్లో స్థానిక సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ సంక్షేమ వారోత్సవంలో భాగంగా నిర్వహించే రోజువారీ షెడ్యూల్ను వివరించారు. ఏప్రిల్ 20 న అన్ని వెల్ఫేర్ విద్యాసంస్థల్లో వంటశాలలు, శానిటేషన్ పై సమగ్ర శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించాలి. అధికారులు విద్యాసంస్థలను సందర్శించి పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించాలి.

ఏప్రిల్ 21 న వెల్ఫేర్ విద్యార్థుల కోసం క్విజ్, డిబెట్, చిత్రలేఖనం వంటి పోటీలతో టాలెంట్ ఫెస్ట్ నిర్వహించి సృజనాత్మకతను, మేధస్సును ప్రోత్సహించాలి.

ఏప్రిల్ 22 న హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అవసరమైన మరమ్మతులపై దృష్టి పెట్టి అంచనాలు సిద్ధం చేసి, తగిన అనుమతులు తీసుకుని, వేసవి సెలవుల్లో పనులను పూర్తి చేయాలి.

ఏప్రిల్ 23 న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాలు (పి టి ఎం ఎస్) నిర్వహించి ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించాలి. విద్యా ప్రతిభను ప్రోత్సహించాలి. ఏప్రిల్ 24 న యువత కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి, ఉపాధి అవకాశాలను పెంపొందించే ప్రభుత్వ పథకాలను వివరించాలి..... ఏప్రిల్ 25 న విద్యార్థుల కోసం క్రీడలు, కళలు, సంగీతం, డిజిటల్ లిటరసీ, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలతో సమ్మర్ క్యాంపులు నిర్వహించాలి....ఏప్రిల్ 26 న రాష్ట్రవ్యాప్తంగా అన్ని హాస్టళ్లలో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో "బడి బాట" కార్యక్రమం నిర్వహించాలి. జిల్లా కలెక్టర్లు ప్రతి కార్యక్రమం అమలును క్షుణ్ణంగా పర్యవేక్షించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించాలని సూచించారు.

ప్రజాప్రతినిధులను అన్ని కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యం చేయాలని, తద్వారా విస్తృత ప్రచారం, పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వ ప్రాధామ్య పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, సిపిఓ శ్రీనివాస్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, రెసిడెన్షియల్ పాఠశాలల ఆర్ సి ఓ లు, తదితరులు హాజరయ్యారు.



# తెలంగాణ రాష్ట్రానికి భవిష్యత్తు ఆశాకిరణం కల్వకుంట్ల కవితక్క

**తుంగతుర్తి, ఏప్రిల్ 18, (ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారమే ఏ జెండాగా ఉద్యమించే ఆశాకిరణం కల్వకుంట్ల కవితక్క కొత్త రాజకీయ పార్టీ రూపంలో మీ ముందుకు వస్తుందని తెలంగాణ ప్రజలు ఆశీర్వదించాలని తెలంగాణ జాగృతి స్టీరింగ్ కమిటీ సభ్యులు సయ్యద్ ఇస్మాయిల్ కోరారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని నూతనకల్, మధిరాల, తుంగతుర్తి, తిరుమలగిరి మండల కేంద్రాల్లో మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పెట్టబోయే కొత్త పార్టీ ఆవిర్భావ గోడ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మేరకు ఆయా మండలాల్లో ఉన్న జాగృతి నాయకులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 25న మేడ్చల్ జిల్లాలోని మునీరాబాద్ లో కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో కొత్త రాజకీయ పార్టీకి పురుడు పోసుకోవడం జరుగుతుందన్నారు. బలమైన ప్రజా ఉద్యమాలు నిర్వహించి ప్రజా వ్యతిరేక ప్రభుత్వాల నిర్లక్ష్యవైఖరిపై పోరాటాలు జరుపుతామని అన్నారు. సామాజిక తెలంగాణ లక్ష్యంగా మహిళలు విద్యార్థులు యువకులకు పెద్ద పీట వేస్తూ నీళ్లు నిధులు నియామకాలు గత ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలకు సంపూర్ణంగా అందలేదు కావున ప్రశ్నించు, పోరాడు, పరిష్కరించు అనే నినాదంతో సామాజిక తెలంగాణ ధ్యేయంగా కవిత కొత్త పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు విద్యార్థులు యువకులకు ఈ పార్టీలో పెద్ద పీట వేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రం కోసం ఉద్యమించి న ఉద్యమకారులపై ప్రభుత్వం కక్ష సాధింపు చేస్తోంది అన్నారు. పుష్కర కాలంగా జరిగిన పాలన ప్రజలకు ఫలాలు అందించలేదని ,సంపూర్ణ తెలంగాణ కోసం ఉద్యమించి సామాజిక తెలంగాణ సాధించుకునే వరకు పోరాడుతామని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరిస్తుందని విమర్శించారు. పాలకపక్షం ప్రతిపక్షం రెండు కూడా ఆర్థిక ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ జాగృతి స్థాపించినప్పటి నుండి గత 20 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమంలో కవిత జాగృతి సంస్థ ద్వారా అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిందన్నారు. కవిత నేతృత్వం లో ప్రభుత్వ ఏర్పాటు చేయడమే లక్ష్యంగా జాగృతి శ్రేణులు పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో ఇంటి పార్టీని ఏర్పాటు దిశగా అడుగులు వేసిన క్రమంలో తెలంగాణలోని సబ్బండ వర్గాల ప్రజల ఆశీర్వాదం కోసం ప్రజల ముందుకు వస్తున్నట్లు తెలిపారు. కవిత ఆధ్వర్యంలో ఏర్పాటు కాబోయే నూతన పార్టీ ఈ ఆవిర్భావ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షురాలు ఎస్ కృష్ణవేణి , రాష్ట్ర నాయకులు మందడి సోమిరెడ్డి తో పాటు ఆయా మండలాల మండల, జిల్లా నాయకులు జి శ్యామ్ నాయక్, ఎన్ చిరంజీవి, పి మహేష్, విప్లవ కుమార్,మహేశ్వరి , సై దమ్మ , జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్ష లో 8 మంది ప్రతిభ చాటారు




**ఆలేరు ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం అమ్మనబోలు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షలో విశేష ప్రతిభ కనబరిచారు. పాఠశాల నుంచి మొత్తం 8 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో ఏడు గురు విద్యార్థులు సీట్లు సాధించారు. సీట్లు సాధించిన విద్యార్థులు అక్షిత, దివ్య ,భార్గవి, పార్థు, మనితేజ్ ,హేమంత్, జయప్రకాష్ లు ప్రతిభా సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ భార్గవి, గ్రామ సర్పంచ్ నరసమ్మ మల్లయ్య, ఉపసర్పంచ్ కృష్ణ, దాతలు కృష్ణంరాజు విశ్వనాథం బాలకృష్ణ, ఉపాధ్యాయులు పరమేశ్వర్, అనురాధ , అంగన్వాడి టీచర్లు భాగ్యసిద్ధమ్మ,సిద్ధమ్మ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 130 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**నాంపల్లి, ఏప్రిల్ ,17 (ప్రజాజ్యోతి)**

:మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, శనివారము తహసీల్దార్ గుగులోత్ దేవా సింగ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మండలంలోని 32 గ్రామపంచాయతీలకు చెందిన అర్హులైన మహిళ లబ్ధిదారులకు ఆయా గ్రామాల సర్పంచుల చేత 130 చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పేదలకు వరం అన్నారు. నిరుపేదలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, ఆకిటి మహేష్ ,ఏఎంసీ డైరెక్టర్ కందికట్ల వెంకటయ్య, సర్పంచి



కలకొండ దుర్గయ్య, ఆయా గ్రామాల లబ్ధిదారులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

**ఆలేరు ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి**



బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్చాలని ప్రభుత్వ బడులోని నాణ్యమైన విద్య అందుతుందని గ్రామ సర్పంచ్ సిద్దులు అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం బడిబాట కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నత విద్యావంతులు అనుభవాగ్నులైన ఉపాధ్యాయులు ఉంటారని ఉపాధ్యాయ బృందం చాలా యాక్టివ్ గా ఉండి విద్యార్థులకు చక్కని విద్యను అందించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. గత సంవత్సరం కూడా ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు లోకేష్ కుమార్, నరేందర్ గోవర్ధన్ శ్రీదేవి వరలక్ష్మి వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# అడిగిన వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రం మంజూరు

## అబీద్ నగర్ గ్రామ సర్పంచ్ నాయిని అమరావతి రామచంద్రారెడ్డి

**ఆలేరు ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీకి వద్ద కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు గ్రామ సర్పంచ్ నాయిని అమరావతి రామచంద్రారెడ్డి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి వద్ద కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు వెంటనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఏర్పాటుకు సహకరించిన ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి కి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కొత్తగా ఏర్పడ్డ గ్రామపంచాయతీ కాబట్టి గ్రామానికి ఇంకా నిధులు మంజూరు చేయాలని గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ పండించిన ధాన్యమును దళారులకు అమ్మకుండా కొనుగోలు కేంద్రం వద్ద అమ్మాలని కోరారు.



# రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది.. గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

**ఆలేరు ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి**




రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ రాష్ట్ర యువతకు ప్రధానంగా నిరుద్యోగ యువతకు రంగారెడ్డి జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో యూత్ డిక్లరేషన్ పేరుతో రాజీవ్ యువ వికాస్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీని ఇప్పటివరకు అమలు చేసిన పరిస్థితి లేదని వెంటనే రాజీవ్ యువ వికాస్ పథకంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో డివైఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను ఉపాధి లేని యువతను మోసం చేసిందని రాజీవ్ యువ వికాస్ పథకంలో ఉపాధి లేని ఉద్యోగం లేని నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పిస్తామని యూత్ డిక్లరేషన్ లో ఉన్న ఐదు అంశాలను అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా నిరుద్యోగ యువతకు ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీని అమలు చేసిన పాపాన పోలేదని వారు అన్నారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక మంది నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక ఉపాధి లేక గ్రామాలలో అమాలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రోత్సాహం లేకుండా నిరుద్యోగులుగా ఉండవలసిన దుస్థితి ఏర్పడిందని వారు అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటి అమలు చేయడం లేదని వెంటనే రాజీవ్ యువ వికాస్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువతను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. వీరితోపాటు కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వడ్డెమాను విప్లవ్ మొరిగాడి పృధ్వి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# షా పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

నార్కట్ పల్లి, ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి): ఎండలు రోజురోజుకీ తీవ్రమవుతున్న నేపథ్యంలో వడ్ల మార్కెట్, ఉపాధి హామీ కూలీలకు ఆ గ్రామ సర్పంచ్ ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను, మంచినీటి సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్



ఏర్పుల మంజుల స్వామి మాట్లాడుతూ.! ముఖ్యంగా బయట పనిచేసే వారు తప్పనిసరిగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. తీవ్రమైన ఎండలో వడదెబ్బకు గురి కాకుండా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు చాలా అవసరమని, ఓ ఆర్ ఎస్ వాడడం వల్ల శరీరంలో నీటి లోపం తగ్గుతుందని అలసట, బలహీనతను తగ్గిస్తుందని, వడదెబ్బ నుండి రక్షణ - మన చేతుల్లోనే ఉన్నదని, రోజు కు ఎక్కువగా నీళ్లు తాగాలని, బయటకు వెళ్లే సమయంలో తల కప్పుకోవాలని, అవసరమైతే తప్ప బయట తిరగరాదని, ఉదయం పూట గాని సాయంత్రం పనుల్లో పాల్గొనాలని, ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు.

# ఆర్ పి ఆర్ పి బాలికల హాస్టల్ పరిశీలన

**ఆలేరు ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో శనివారం స్థానిక బాలికల ఆర్ పి ఆర్ పి హాస్టల్ ను ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు పాకాల మౌనిక హరీష్, పస్తాం ఆంజనేయులు, జూకంటి సంపత్, జట్ట నీరజ, పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటమ్మ, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

# బీబీనగర్‌లో జనగణన శిక్షణ తరగతులు ప్రారంభం

**భువనగిరి ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి న్యూస్)**

బీబీనగర్ మండల కేంద్రంలో శనివారం జనగణన మొదటి దశ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో



జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు పాల్గొని శిక్షణ ప్రక్రియను పరిశీలించారు.

సుమారు 50 మంది ఎనుమరేటర్లు, సూపర్వైజర్లు పాల్గొన్న ఈ శిక్షణ జనగణనను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఉపయోగకరమని ఆయన తెలిపారు. శిక్షణ తరగతులు సోమవారం, మంగళవారం రోజుల్లో కూడా కొనసాగనున్నాయి. కార్యక్రమంలో తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీఓ, ఎంఈఓ తదితర అధికారులు పాల్గొన్నారు.




# చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలి

నాంపల్లి,ఏప్రిల్,17(ప్రజాజ్యోతి): చిరుధాన్యాలతో అధిక పోషకాలు లభ్యమవుతాయని అంగన్వాడి ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన తెలిపారు. శనివారం మండలంలోని పక్కీర్ పురం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులకు చిరుధాన్యములలోని పోషక విలువలపై అవగాహన కల్పించారు. చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని తెలిపారు. బిడ్డలకు ఆహారం తినిపించేటప్పుడు సెల్ ఫోన్స్, టీవీలు చూపించకుండా తల్లిదండ్రులు కబుర్లు చెబుతూ తినిపించాలన్నారు. ఆరేళ్ల లోపు పిల్లల భవిష్యత్తు చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్స్ ,టీచర్ స్వర్ణ, ఏఎన్ఎం విజయ, హెల్త్ డిపార్ట్మెంట్ ప్రశాంతి, గ్రామపంచాయతీ కార్యదర్శి, సుధాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు హిమామ్, పాల్గొన్నారు.




# మహిళలను అవమానపరిచిన భారతీయ జనతా పార్టీ




**ఆలేరు ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి**

భారతీయ జనతా పార్టీ పార్లమెంటు లో మాట్లాడుతూ మరోసారి మహిళలను అవమానపరిచిన విధంగా చేసిందని తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి మండిపడ్డారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ ప్రవేశపెట్టిన మూడు బిల్లుల్లో మహిళ అంశం లేదన్నారు.

# మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం

**హాలియా,ఏ ప్రిల్18(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీలో నాలుగు కో ఆప్షన్ సభ్యుల స్థానాలకు ఎన్నిక ప్రక్రియను శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మున్సిపల్ శాఖ పై ప్రత్యేక అవగాహన




అనుభవం కలిగిన సభ్యులుగా వర్కాల శేఖర్ రెడ్డి, కొమ్మనబోయిన జయమ్మ,మైనారిటీ వర్గం నుంచి మహమ్మద్ రషీద్,చెన్ను రాజేశ్వరి లను పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికైన నూతన సభ్యులు తమ ఎన్నికకు సహకరించిన మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ పాలకవర్గం సభ్యులు సన్మానించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులు పాలకవర్గానికి సలహాలు సూచనలు చేస్తూ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు,చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్,బొంగరాల యేసు రాజు,మహమ్మద్ గౌహర్ జబీన్ మజహర్,చేరుపల్లి ముత్యాలు, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, దేపావత్ ప్రసాద్ బాబు,యడవల్లి మేరీ రంజిత్,మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్య కొనుగోళ్లు వేగవంతం చేయాలి: అదనపు కలెక్టర్

**భువనగిరి ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి న్యూస్):**

రబీ 2025-26 వరిధాన్య కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సూచించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డితో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వరిధాన్యం కొనుగోళ్లు ముమ్మరం అవుతున్న నేపథ్యంలో మిల్లర్లు వెంటనే ధాన్యం దిగుమతులు చేపట్టాలని, సరిపడా హమాలీలను నియమించి ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. రబీ 2024-25 సీఎంఆర్ గడువు పొడిగించబడినందున వెంటనే డెలివరీ పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రోజారాణి, జిల్లా మేనేజర్ హరిక్క పాల్గొన్నారు.



# ఋణాలు కావాలంటే.. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి...! - మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్





**మిర్యాలగూడ, ఏప్రిల్ 18,( ప్రజాజ్యోతి ):**

చిరు వ్యాపారులు వడ్డీ లేని రుణం పొందాలంటే ఉద్యమ్ రిజిస్ట్రేషన్ లో తప్పనిసరిగా పేరు నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు. శనివారం పట్టణంలోని స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో మెప్మా ఆధ్వర్యంలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్ విధానం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ విధానంలో అవసరమైన పత్రాలు, ప్రయోజనాలను వివరించారు. చిరు వ్యాపారుల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రుణాల కల్పనలో మహిళా సంఘాల పాత్రను మెప్మా టిఎంసి బక్కయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, ఈ డి సి మేనేజర్ జి.ప్రభాకర్, పి హర్షవర్ధన్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీనివాస్, డీఈవో సతీష్, టి ఎల్ ఎఫ్ అధ్యక్షులు అరుణ అనిత ఎస్ ఎల్ ఎఫ్ అధ్యక్షులు సోమిదేవి పాశం పద్మ, మెప్మా ఆర్పీలు చంద్రకళ అనిత ఝాన్సీ లక్ష్మి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనగణన సర్వే బృందానికి శిక్షణ ప్రారంభం - తహసీల్దార్ సరిత

**మునగాల, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):-**



భారతదేశవ్యాప్తంగా 2026 మరియు 2027 సంవత్సరాల్లో రెండు దశల్లో నిర్వహించనున్న జనగణన సర్వేను విజయవంతంగా నిర్వహించేందుకు మండల స్థాయిలో ఏర్పాట్లు వేగవంతమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మునగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనగణన సర్వేలో పాల్గొనే సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని శనివారం తహసీల్దార్ సరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జనగణన దేశ అభివృద్ధికి అత్యంత ప్రాముఖ్యమైన కార్యక్రమమని, ఖచ్చితమైన వివరాలను సేకరించడం ద్వారా ప్రభుత్వానికి సమగ్ర సమాచారం అందుతుందని తెలిపారు. ప్రతి సర్వే సిబ్బంది తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి సేకరించే సమాచారం గోప్యతను కాపాడుతూ, ప్రజలకు స్పష్టంగా వివరించి సహకారం పొందాలని ఆమె పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా పనిచేయనున్న సర్వే బృందాలకు మొత్తం ఆరు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణలో సర్వే విధానం, ప్రశ్నావళి వినియోగం, డిజిటల్ పద్ధతుల ద్వారా డేటా సేకరణ, ఫీల్డ్ స్థాయి సమస్యలను ఎలా పరిష్కరించాలి వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నారు. అలాగే ప్రాక్టికల్ సెషన్లు, నమూనా సర్వేలు కూడా నిర్వహించనున్నారు. మొదటి విడత శిక్షణ శిబిరానికి నేడు 45 మంది సిబ్బంది హాజరై శిక్షణ పొందుతున్నారు. రెండవ విడత శిక్షణ శిబిరం బుధవారం నుండి ప్రారంభం కానుండగా, అందులో 44 మంది సిబ్బంది పాల్గొననున్నారు అని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, ఆర్ఐ రామారావు పాల్గొని సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు. శిక్షణదారులు ఎన్. కోటేశ్వరరావు, ఉపేందర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సర్వే సిబ్బందికి సవివరంగా మార్గదర్శనం చేస్తున్నారు. జనగణన సర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది -ఎస్పీ శరత్ చంద్ర పవార్

**గుండెపోటుతో మరణించిన నజీరుద్దీన్ కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం అందజేత**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 18,( ప్రజాజ్యోతి ):**

విధి నిర్వహణలో చనిపోయిన పోలీస్ కుటుంబాలకు పోలీస్ శాఖ తరపున అండగా ఉంటామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మరణించి హెడ్ కానిస్టేబుల్ నజీరుద్దీన్ కుటుంబానికి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆర్థిక సహాయం అందజేశారు. రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు విధుల్లో ఉండి మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ విండో కార్పస్ ఫండ్ ద్వారా లక్ష రూపాయల చెక్ ను మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ సతీమణి షాహినా బేగంకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది తమ విధుల్లో ప్రజల భద్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అలాంటి సిబ్బంది సేవలను ప్రభుత్వం ఎల్లప్పుడూ గౌరవిస్తుందన్నారు. విధుల్లో ఉండి మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, వారి సంక్షేమం కోసం పోలీస్ శాఖ నిరంతరం సహకారం అందిస్తుందని అన్నారు.



# పేద ప్రజలకు వరంగా మారిన ఆరోగ్యశ్రీ సేవలు

### ఒకే రోజు రెండు క్లిష్ట ఆపరేషన్లు వైద్యుల ప్రతిభకు నిదర్శనం

### ఆరోగ్యశ్రీతో ఉచితంగా అతి క్లిష్ట శస్త్రచికిత్స -- విజయవంతంగా పూర్తి

### హెల్తి పై హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ సేవలు -- పేదలకు నిజమైన వరం





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో జమ్మిగడ్డ 20వ వార్డు హెల్దిపై ఆసుపత్రి లో శనివారం రాత్రి చిలక మానస,(21)(రామారం గ్రామానికి చెందిన మహిళ) ఆవు దొడ్డి మహేష్ (21) (తుమ్మ గూడెం గ్రామం) చెందిన వారికి వైద్యులు తమ నైపుణ్యాన్ని మరోసారి నిరూపించారు. ఒకే రోజు రెండు క్లిష్టమైన ఆపరేషన్లను విజయవంతంగా పూర్తి చేసి ఇద్దరు రోగులకు కొత్త జీవితం ప్రసాదించారు. అనేక గంటలపాటు కొనసాగిన ఈ ఆపరేషన్ లో ఎముకలు, నరాలు, రక్తనాళాలు, సమర్థంగా కలిపి చేతిని తిరిగి సాధారణ స్థితికి తీసుకురావడంలో వైద్యులు విజయవంతమయ్యారు. ఈ శాస్త్ర చికిత్సలో ప్రత్యేక నైపుణ్యం అవసరమైందని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం బాధితులు వైద్యుల పర్యవేక్షణలో కోరుకుంటున్నారని, వారి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని ఆస్పత్రి వర్గాలు తెలియజేశాయి. ఈ సందర్భంగా హెల్తి పై హాస్పటల్ చైర్మన్ మతకాల చలపతిరావు మాట్లాడుతూ "ఇలాంటి క్లిష్ట ఆపరేషన్లు సాధారణంగా చాలా ఖర్చుతో కూడుకున్నవి అని అయితే ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేద రోగులకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా చికిత్స అందించడం సాధ్యమవుతోంది అన్నారు. సమయానికి ఆసుపత్రికి చేరుకోవడం వల్ల ఈ ఆపరేషన్ విజయవంతమైంది" అని తెలిపారు. ప్రస్తుతం బాధితుడు కోలుకుంటున్నాడని ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా చికిత్స అందడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ, వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవలు అందించడం హెల్తీ పై హాస్పటల్ ముందుంటుందని ఆరోగ్యశ్రీ పథకం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నదని తెలిపారు.

# గాదరి కిషోర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరికలు



**నూతనకల్... ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):**

మండలంలో వలసలు మొదలయ్యాయి.. ఈ మధ్య కాలంలో పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీని వీడి బీఆర్ఎస్ చేరిన విషయం తెలిసినదే.. అలాగే శనివారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాలుగో వార్డ్ నెంబర్ ఏర్పుల కిరణ్ బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ లోని తెలంగాణ భవనంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసినట్టు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ సమక్షంలో పార్టీలో చేరినట్టు వివరించారు.. ఈ మేరకు కిషోర్ కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్టు మండల పార్టీ అద్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు.. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పేద ప్రజల కోసం అనేక పథకాలను అందించిందని, పార్టీ చేసిన మంచి పనులకు ఆకర్షితులై అనేక మంది యువత బీఆర్ఎస్ లో చేరేందుకు ఇంట్రెస్ట్ చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, మాజీ వైఎస్ ఎంపిపి జక్కి పరమేష్ గౌడ్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు, నరేష్, అంజి, మహేష్, వెంకన్న, రేసు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

# ఉత్సవాలు గొప్పగా చేశారు..!

### రాజ్యాంగం అందించి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ను అభినందించిన బహుజన సంఘాల నేతలు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 18,( ప్రజాజ్యోతి ):**

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు అంటూ శనివారం బహుజన సంఘాల నేతలు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ను అభినందించారు. క్యాంపు కార్యాలయానికి తరలివచ్చిన ఎస్సీ ,ఎస్టీ,బీసీ సంఘాల నాయకులు ఎమ్మెల్యేకు రాజ్యాంగ సంబంధించి శాలువాతో ఘనంగా సత్కరించారు. గతంలో



ఎన్నడూ లేని విధంగా అన్ని కుల సంఘాలను ఏకం చేసి జయంతి వేడుకలు గొప్పగా నిర్వహించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ రాజు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, కొమ్ము శ్రీనివాస్, ముండ్ల గిరి కాంతయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకోప్పుల సైదులు, బొప్పని నగేష్, మాడుగుల శ్రీనివాస్, బెజ్జం సాయి,కొర్ర నాగు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు చెల్లించాలని పారిశుధ్య కార్మికుల నిరసన

రాజాపేట, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి ): పెండింగ్ లో ఉన్న తమ జీవితాలు వెంటనే చెల్లించాలని పారిశుధ్య కార్మికులు గ్రామపంచాయతీ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగింది. వివరాల్లోకెళితే మండలంలోని బొందుగుల గ్రామపంచాయతీ కార్మికులకు గత నాలుగు నెలలకు పైగా జీతాలు రావాల్సి ఉందని సెక్రటరీని అడిగితే జీతాలు రాలేదంటూ, ఉన్నప్పుడిస్తానంటూ దాటవేస్తున్నాడన్నారు. గతంలో పై అధికారులకు గుర్తు చేసినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. జీతాలు రాక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి టైం కి శాలరీ ఇచ్చేట్లుగా కృషి చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.



# బాల్యవివాహాలు, అక్రమ దత్తత, ఫోక్సో చట్టంపై పోస్టర్లు ఆవిష్కరించిన సబ్ కలెక్టర్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 18,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ లోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం బాల్య వివాహాలు, అక్రమ దత్తత, ఫోక్సో చట్టాల పై అవగాహన



కల్పిస్తూ రూపొందించిన వాల్ పోస్టర్లను సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసిన అవగాహన లోపంతో అక్కడక్కడ దురాచారాలు అక్రమాలు నేరాలు జరుగుతున్నాయని వాటిని రూపుమాపేందుకు సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు సిబ్బంది విస్తృతంగా ప్రచారం చేస్తూ అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఓ రేఖల మమత, దామరచర్ల ప్రాజెక్టు సిడిపిఓ ఎన్. చంద్రకళ, చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ అధికారులు వెంకన్న, రమణి, మహేష్, సూపర్వైజర్లు హేమాదేవి, నాగమణి,వాణి, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ టి.కవిత తదితరులు పాల్గొన్నారు.



# ఆస్క్ పాలిటెక్నిక్ ఉచిత కోచింగ్ సెంటర్ లో మెటీరియల్ పంపిణీ

కోదాడ టౌన్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):



కోదాడఅంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం(ఆస్క్ )ఆధ్వర్యంలో ఎమ్మెస్ కళాశాలలో నిర్వహించబడుతున్న ఉచిత పాలిటెక్నిక్, టిజి ఆర్జెసి కోచింగ్ సెంటర్ లో స్టడీ మెటీరియల్ పంపిణీ పంపిణీ కార్యక్రమాన్ని ఆస్క్ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆస్క్ అధ్యక్షురాలు బల్గూరి స్నేహ దుర్గయ్య, సివిల్ కానిస్టేబుల్ కుర్రి నాగరాజు పాల్గొని విద్యార్థులకు వారి చేతుల మీదుగా అంద చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ డా, బిఆర్ అంబేద్కర్ చెప్పినట్లుగా పే బ్యాక్ టు సొసైటీ లో భాగంగా ఈ కోచింగ్ సెంటర్ ని అందరి సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా మంచి అనుభవం విద్యార్హతలు ఉన్న ఉపాధ్యాయులచే బోధన చేస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు, కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి, బొడ్డు హుస్సేన్, చేకూరి రమేష్, మేళ్లచెరువు వీరభద్రం, కోర్స్ కో-ఆర్డినేటర్ గంధం బుచ్చారావు, మాతంగి సురేష్,కనుకు శ్రీకాంత్, అన్నేపాక. మహేష్, ఎం భవ్యశ్రీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సొంత స్థలం మీదికి వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని బాధితుడు వేముల శ్రీనివాస్ ఆవేదన

### స్థలానికి సంబంధించి అన్ని డాక్యుమెంట్స్ ఉన్నాయి కోర్టును ఆశ్రయించా

### కొందరు నాయకులు నాపై దౌర్జన్యానికి వస్తున్నారు

### రెక్కల కష్టంపై బ్రతికే తనకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

### దౌర్జన్యాలకు పాల్పడితే సహించేది లేదు

### 25వ వార్డు నాయకుడు సయ్యద్ బాబా

కోదాడ టౌన్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):

తమ సొంత స్థలం పైకి అనంతగిరి మండలం లకారం గ్రామానికి చెందిన నాయకులు బుర్ర పుల్లారెడ్డి, నరసింహారెడ్డి,సర్పంచ్ సురేందర్ రెడ్డి, స్టాలిన్, సుల్తాన్ లు వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని కోదాడ పట్టణానికి చెందిన మెకానిక్ వేముల శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో రోధిస్తూ వెల్లడించారు. కోదాడ పరిధిలోని గుడిబండ రోడ్డుకు సర్వేనెంబర్ 552 లో 152 గజాల స్థలం 2008లో గపూర్ మేస్త్రి వద్ద కొనుగోలు చేశానని స్థలం డాక్యుమెంట్లను చూపించారు. గత 50 ఏళ్లుగా లింకు డాక్యుమెంట్లు తో బ్యాంకు రుణాలు కూడా తీసుకున్నానని ఆయన పేర్కొన్నారు. కాగా తన స్థలం వెనకాల ఉన్న ఈ నాయకులు తమ ప్లాట్లకు మరింత ధర రావాలని దురుద్దేశంతో దారి పేరుతో కబ్జాకు యత్నిస్తున్నారని కన్నీరు మున్నీరయ్యారు. గత మూడు రోజుల క్రితం మున్సిపల్ కార్యాలయం నుండి జెసిబిలను తెప్పించి తన స్థలంలో ఉన్న డబ్బాలను తొలగించారని వెల్లడించారు. కాగా తనకున్న ఆధారాలతో హైకోర్టును ఆశ్రయించగా తన స్థలం వద్దకు వచ్చేందుకు హక్కు లేదని ఇచ్చిన ఇంజక్షన్ ఆర్డర్ ను విలేకరుల సమావేశంలో చూపించారు. మున్సిపల్ కమిషనర్ కు సైతం ఇంజక్షన్ ఆర్డర్ ను అందజేశానన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆ స్థలంలో తాత్కాలిక నిర్మాణాలు వద్దని మున్సిపాలిటీ అనుమతితో బిల్డింగ్ పర్మిషన్ తీసుకొని శాశ్వత కట్టడాలు చేసుకోవాలని సూచించినట్టు తెలిపారు........

**గతంలో బిఆర్ఎస్ హయాంలో కబ్జాలు చేసిన వారే మళ్లీ నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి కబ్జాలకు ఒడిగాడుతున్నారు.....**

**25 వ వార్డు నాయకుడు సయ్యద్ బాబా**

వేముల శ్రీనివాస్ సొంత స్థలంపై లకారానికి చెందిన బుర్ర పుల్లారెడ్డి,నరసింహారెడ్డి, సర్పంచ్ సురేందర్ రెడ్డి గతంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే వెంట ఉండి కబ్జాలకు పాల్పడ్డారని మళ్ళీ వాళ్లే ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి తిరిగి కబ్జాలకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. శనివారం వేముల శ్రీనివాస్ కు మద్దతుగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థలానికి కావలసిన అన్ని డాక్యుమెంట్లు ఉన్న వారి స్వార్థం కోసం రెక్కల కష్టంపై బతికే శ్రీనివాస్ ను అన్యాయం చేయాలని చూస్తున్నారని ఈ విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించామని తెలిపారు. ప్రజా ప్రయోజనాలకు ఆ స్థలం కావాల్సి వస్తే మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లిస్తే ఇస్తామని తెలిపారు. దౌర్జన్యాలకు ఒడిగడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.



# పోరస్ ప్లాంట్ లో ఘనంగా అగ్ని మాపక వారోత్సవాలు 2026




కోదాడ టౌన్, ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి):

కోదాడమండల పరిధిలోని నల్లబండగూడెం లో గల పోరస్ ఫ్యాక్టరీ నందు 2026 అగ్ని భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని అగ్నిమాపక అధికారి డాక్టర్ కే బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు అగ్ని భద్రతపై అవగాహనా పెంచుకోవాలని, అలాగే ప్లాంట్ సెక్యూరిటీ బృందం అందిస్తున్న సేవలను అభినందించారు. ఫోరస్ ఫ్యాక్టరీ వారు అగ్ని నివారణ మరియు నియంత్రణ చర్యల్లో కేవలం ప్లాంట్ కు మాత్రమే కాకుండా సమీప గ్రామాల్లో కూడా ఏదైనా అగ్నిప్రమాదం సంభవించినప్పుడు వెంటనే స్పందించి అక్కడ ఎలాంటి ప్రమాదం జరగకుండా అంకితభావంతో పనిచేయాలని చెప్పారు. అనంతరం అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలో వారికి వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ మేనేజ్మెంట్, కార్మికులు, ఫైర్ సిబ్బంది లీడింగ్ ఫైర్ ఫైటర్ ఎం శ్రీనివాసరావు, ఫైర్ ఫైటర్ జి శ్రీనివాసరావు, ప్రవీణ్ కుమార్, శివ, వెంకటేశ్వర్లు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాస్మా ప్రధాన కార్యదర్శిగా మంచాల రఘు

రాజపేట, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి ) రాజాపేట మండల కేంద్రానికి చెందిన మంచాల రఘు హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ట్రస్మా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ ఆబిడ్స్ లోని సుజాత హై స్కూల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎన్నికల అధికారి ఎస్. శ్రీనివాస్ రెడ్డి పరిశీలకులు, అధ్యక్షులు అయిన ఎస్. మధుసూదన్ సమక్షంలో ఎన్నిక జరిగింది. 16వ తేదీ ఏప్రిల్ 2028 వరకు పదవి కాలం రెండు సంవత్సరాలు పాటు ఉంటుందని వివరించి ధ్రువీకరణ పత్రము శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా మంచాల రఘును అభినందించారు. తనకిచ్చిన బాధ్యతను నెరవేరుస్తూ పదవికి మరింత వన్నె తెచ్చే విధంగా కృషి చేస్తూ ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని ఎన్నుకున్న సందర్భంగా కృతజ్ఞతలు చెబుతూ మాట్లాడారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్..

### విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలి..

### ఆకాంక్షించిన కరస్పాండెంట్

నూతనకల్.. ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):

మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో మెమొంటోలు, సర్టిఫికెట్స్ ను అందజేశారు. విద్యార్థులకు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు వేసిన వేషధారణలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సంవత్సరాంతం అన్ని రంగాలలో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యలో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే కృషి, పట్టుదల అవసరమని దానికి తోడు తల్లిదండ్రుల తోడ్పాటు ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, మొగుళ్ల వెంకటనారాయణ, బిక్కీ రామన్న, మహమ్మద్ మతిన్, నల్లగొండ వెంకట్, మొగుళ్ళ మధుసూదన్, సౌమ్య, ప్రియాంక, రాజేశ్వరి, నవ్య, హేమలత, సునీత, యాస్మిన్, ప్రియాంక, పావని, స్వప్న, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# భూదాన్ పుట్టినిల్లు "పోచంపల్లిలో వైభవంగా వజ్రోత్సవాలు"

## తొలి భూదాత వెదిరె రాంచంద్రా రెడ్డి కాంస్య విగ్రహ ఆవిష్కరణ

## "ఉద్యమం దేశ చరిత్రలో మహత్తర సామాజిక విప్లవం"

## – శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

## "భూమి ఉన్నంత వరకు భూదాన్ పోచంపల్లి పేరు చిరస్థాయిగా నిలుస్తుంది"

## – ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):
దేశంలో సామాజిక సమానత్వానికి పునాది వేసిన భూదాన ఉద్యమంకు 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా, భూదాన్ పుట్టినిల్లు అయిన పోచంపల్లిలో వజ్రోత్సవ వేడుకలు శనివారం



ఘనంగా నిర్వహించబడ్డాయి.తెలంగాణ సర్వోదయ మండలి, వెదిరె రాంచంద్రా రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా భూదాన ఉద్యమానికి శ్రీకారం చుట్టిన తొలి భూదాత వెదిరె రాంచంద్రా రెడ్డి కాంస్య విగ్రహాన్ని పోచంపల్లి చౌరస్తాలో ఆవిష్కరించారు. 100 ఎకరాల భూమిని దానం చేసి సమాజంలో సమానత్వానికి నాంది పలికిన మహనీయుడిగా



ఆయన సేవలను నాయకులు ఘనంగా స్మరించారు.

శివరాంపల్లి నుండి ఈ నెల 16న ప్రారంభమైన సర్వోదయ పాదయాత్ర పోచంపల్లి చేరుకోవడంతో పాదయాత్రికులకు ఘన స్వాగతం లభించింది. భూదాన ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో విస్తరించడంలో ఈ పాదయాత్ర కీలక పాత్ర పోషిస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ, భూదాన ఉద్యమం దేశ చరిత్రలో ఒక మహత్తర సామాజిక విప్లవంగా నిలిచిందన్నారు. భూమి లేని వారికి భూమి అందించాలనే మహోన్నత లక్ష్యంతో ప్రారంభమైన ఈ ఉద్యమం సమానత్వ సమాజ నిర్మాణానికి మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. వినోబా భావే చూపిన మార్గం నేటికీ సమాజానికి ప్రేరణగా కొనసాగుతోందని



పేర్కొన్నారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, భూదాన ఉద్యమం పేదల అభ్యున్నతికి, సామాజిక న్యాయం సాధనకు విశేషంగా దోహదపడిందని తెలిపారు. ఈ స్ఫూర్తిని కొనసాగించడం సమాజం మొత్తం బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. "భూమి ఉన్నంత వరకు భూదాన్ పోచంపల్లి పేరు చిరస్థాయిగా నిలుస్తుంది" అని స్పష్టం చేశారు. వేడుకల్లో భాగంగా వినోబా భావే మందిరంలో యజ్ఞం నిర్వహించి, జ్యోతి ప్రజ్వలనతో సభను ప్రారంభించారు. భూదాన ఉద్యమ తొలి దశలో భూమి పొందిన లబ్ధిదారులను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో వెదిరె రాంచంద్రా రెడ్డి కుటుంబ సభ్యులు, సంఘమిత్ర సంస్థ సభ్యులు, తెలంగాణ సర్వోదయ మండలి ప్రతినిధులు, పట్టణ, మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత




**మిర్యాలగూడ, ఏప్రిల్ 18,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం కాల్వపల్లి శివారులో శనివారం ఎలాంటి ముందస్తు ప్రభుత్వ అనుమతులు లేకుండా మూసీ నది నుండి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకొని ట్రాక్టర్ డ్రైవర్ కం ఓనర్ అయిన కళ్లెం ఎల్లయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై ఎం. లక్ష్మయ్య తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# చదువుల తల్లికి సత్కారం

## –పై చదువులకు ఆర్థిక సహాయం అందించిన మున్సిపల్ చైర్మన్

**హుజూర్ నగర్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**

ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్షల్లో హుజూర్ నగర్ పట్టణం 15 వ వార్డుకు చెందిన నిమిష కవి కీర్తన 436/440 రాష్ట్రస్థాయి మార్కులు సాధించింది. ఈ సందర్భంగా శనివారం మున్సిపల్ కార్యాలయం నందు పాలకవర్గం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ ఆమెను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయిన తాను పట్టుదల వదలకుండా ఇంటర్లో మంచి మార్కులు సాధించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. అనంతరం చదువుల నిమిత్తం చైర్మన్ ఐదువేల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు.కార్యక్రమంలో మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ సంపత్



రెడ్డి 14 వ వార్డు కౌన్సిలర్ దగ్గుబాటి కవిత బాబురావు,15 వార్డు కౌన్సిలర్ నల్లగొండ సుజాత జక్కుల మల్లయ్య. బెల్లంకొండ శీను బొల్లెద్దు ధనమ్మ సులువ నాగలక్ష్మి. దొంతి రెడ్డి పద్మ బెల్లంకొండ సంధ్య. చిన్న పంగు సావిత్రి చిట్టి పోతుల భద్రమ్మ కోళ్ల ఉదయభాను. అమరారపు ప్రవీణ్. వల్లభ దాస్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు అడ్డుకోవడం పై బిజెపి నిరసన

**మిర్యాలగూడ, ఏప్రిల్ 18,( ప్రజాజ్యోతి ):**

మహిళ రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ మిర్యాలగూడ పట్టణంలో శనివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు సాధినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్లమెంట్లో బిజెపి ప్రవేశపెట్టిన మహిళా సాధికారత కోసం 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లును ప్రవేశపెడితే,కుంటి సాకులు చూపిస్తూ కాంగ్రెస్ తన వక్ర బుద్ధిని చూపించిందన్నారు. మహిళల కోసం ఎంతో చేసాము అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ కి మహిళల మీద ఎంత వివక్ష ఉందో ఈ బిల్లును అడ్డుకోవడం ద్వారా తేట తెల్లం అయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు పడిన 33 శాతం రిజర్వేషన్ బిల్లును రాబోయే పార్లమెంటు సమావేశాలలో భారతీయ జనతా పార్టీ సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు



బంటు సైదులు, రేపాల పురుషోత్తం రెడ్డి, ఎడ్ల రమేష్, సజ్జల నాగిరెడ్డి చిల్లంచర్ల పాండు, చిలుకూరి శ్యామ్,వన్ టౌన్ టూ టౌన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు బంటుగిరి, పెద్ద బోయిన వెంకటరమణ,మూల రాజిరెడ్డి, మోదల అశోక్, గోనె కవిత తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

### మహిళా బిల్లు ఓడించినందుకు బిజెపి నిరసన

**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 18, ( ప్రజాజ్యోతి ) : పార్లమెంటులో మహిళ రిజర్వేషన్ బిల్లును ఓడించినందుకు నిరసనగా బిజెపి ఆధ్వర్యంలో కాంగ్రెస్



నాయకుడు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో దహనం చేశారు. మండల బిజెపి అధ్యక్షుడు




సురివి రాజు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ చారిత్రాత్మకమైన మహిళ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి మహిళలకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. మహిళా ఓటతో గదినికి వారిని కేవలం ఉచిత బస్సులకే పరిమితం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆలోచనగా ఉందని ధ్వజమెత్తారు. మహిళలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర నరసింహ గౌడ్, కౌన్సిల్ సభ్యుడు దాసోజు వెంకటాచారి, మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు వెంకటేష్, సర్వేల్ ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్ గౌడ్, వార్డు సభ్యుడు సింగం బిక్షపతి, బీజేవైఎం మండల అధ్యక్షుడు ఉప్కా గులా గిరిబాబు గౌడ్, మండల నాయకులు కట్కూరి లక్ష్మి వెంకటేష్ గౌడ్, భూసా శ్రీను గుప్తా, గొల్లూరి యాదగిరి సాగర్, నెల్లికంటి శ్రీశైలం యాదవ్, సురపల్లి జవహర్, అచ్చిని రవి ప్రవీణ్ శికిల మెట్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. దిష్టిబొమ్మ దహనం సమయంలో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు.

## వీశాట్--2026 ఫలితాలు విడుదల

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):**

విజ్ఞాన్ యూనివర్సిటీ నిర్వహించిన వీశాట్--2026 ఫేజ్--1 ఫలితాలు విడుదలయ్యాయి. 61 వేల మంది హాజరుకాగా, 42 వేల మంది అర్హత సాధించారు. ఏప్రిల్ 22 నుంచి 27 వరకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు. ర్యాంకుల ఆధారంగా 10శాతం నుంచి 50శాతం వరకు స్కాలర్‌షిప్స్ అందజేస్తామని, జేఈఈ మెయిన్ మరియు ఎంసెట్ ఫలితాలను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. పరిశ్రమలకు అనుగుణంగా ఆధునిక కోర్సులు అందిస్తున్నామని, అలాగే ప్రముఖ ఐటీ కంపెనీలైన టీసీఎస్, ఇన్ఫోసిస్ లో విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నారని యూనివర్సిటీ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ అకడమిక్స్, అవార్డ్స్ అండ్ అసెస్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ దిరిశాల విజయరాము, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, డెప్యూటీ రిజిస్ట్రార్, డైరక్టర్ అడ్మిషన్స్ అప్పారి గౌరీశంకర్‌రావు, వర్సిటీ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ డీన్ ప్రొఫెసర్ ధూళిపాళ్ల విజయకృష్ణ తదితరులు పాల్గొనారు.




## సమస్యల పరిష్కారానికి కృషి

### -8వ వార్డ్ కౌన్సిలర్ కోల ఉదయభాను

**హుజూర్ నగర్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):**

పట్టణంలోని గోవిందాపురంలో ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు 8వ వార్డ్ కౌన్సిలర్ కోల ఉదయభాను తెలిపారు. శనివారం హుజూర్ నగర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆమె మాట్లాడారు.ప్రజా సమస్యల పరిష్కారానికి సరైన వేదిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హుజూర్ నగర్ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉండాలన్నారు. ముఖ్యంగా పట్టణంలోని గోవిందాపురంలో 8వ వార్డులోని ప్రధాన సమస్యల పరిష్కారానికి సహాయ సహకారాలు అందించాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు, కమిషనర్ శ్రీనివాసరావు ని కోరారు.



ఎనిమిదో వార్డులో ప్రధానంగా గోవిందాపురం స్మశాన వాటిక బ్రిడ్జి నిర్మాణ పనులు, సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. వాటితో పాటు నిర్మాణంలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు సహకరించాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదులు నిర్మాణానికి ప్రస్తుతం మంజూరైన నిధులుతో పాటు అదనంగా 20 లక్షల రూపాయల నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారని వారికి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలన్నారు. విద్యారంగ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. గోవిందాపురం స్మశాన వాటిక వైకుంఠధామానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలన్నారు. వైకుంఠధామంలో చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయించాలన్నారు. గోవిందాపురంలోని ఇంటింటికి మిషన్ భగీరథ నీరు అందించేందుకు చొరవ తీసుకోవాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. పైపులైన్లు లీకేజీ ఉన్నందున వాటిని వెంటనే మరమ్మత్తులు చేయాలని కోరారు.

## దాహార్తి తీర్చే సేవ దాతల సహకారానికి సర్పంచ్ కృతజ్ఞతలు

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 18,(ప్రజాజ్యోతి):**

కేఎంపీ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రానికి దాతలు మజ్జిగ అందించడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పరమేశ్వర మొబైల్స్ కొండమల్లేపల్లి వారు చలివేంద్రానికి మజ్జిగను అందించి సేవాభావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా పరమేశ్వర మొబైల్స్ నిర్వాహకులు శుక్ రాజ్‌ను కేఎంపీ హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు మరియు సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి సన్మానించి అభినందించారు. ప్రజలకు చలివేంద్రాల ద్వారా చల్లని పానీయాలు అందించడం గొప్ప సేవ అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము, కూన భానుచందర్, శ్రీను నాయక్, హరీష్, గోపిక పాల్గొన్నారు.



# వార్డులలో నీటి సమస్యల నివారణకు చర్యలు

### -మున్సిపల్ కార్యాలయంలో రెండవ సాధారణ కౌన్సిల్ సమావేశం

### -చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం



హుజూర్ నగర్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో రెండవ సాధారణ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం ను ధృష్టిలో ఉంచుకొని త్రాగు నీటి సమస్యలు తల్లెతకుండా ఉండేంధుకు త్రాగు నీటికి ఉన్న సమస్యలు తెలుసుకొని మిషన్ భగీరధ నీటి సరఫరా, పురపాలక సంఘ పరిధిలో ఉన్న 28 వార్డులలో ఉన్న వీధిదీపముల గురించి చర్చించారు. రాబోయే వానాకాలం ను ధృష్టిలో ఉంచుకొని భారీ వర్షాలు కురిసినప్పుడు పట్టణ పరిధిలో ఎటువంటి ఇబ్బందులు కలగుండ ఉండేంధుకు వర్షపు నీరు ప్రవహించుటకు వీలుగా నీరు ప్రవహించు మార్గములకు పూడికలు తీసి వేయు దిశ నిర్ధేశ మార్గముల గురించి, పురపాలక సంఘ పరిధిలో పలు అభివృద్ది కార్యక్రమముల కొరకు కౌన్సిల్ ముందు ప్రవేశ పెట్టి తీర్మానించి ఆమోదించుట జరిగింది. ఈ సమావేశములో మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లిఖార్జున రావు, కమిషనర్ బి. శ్రీనివాస్, అన్నీ వార్డుల కౌన్సిల్ సభ్యులు, కార్యాలయ అన్నీ విభాగముల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

### 350 హెల్మెట్లను అందజేసిన సెవెన్ స్టార్ సోలార్ ఎంటర్ప్రైజెస్ ఎండి రావుల మల్లేష్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి): ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ నర్సింహ తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అరైవ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా సెవెన్ స్టార్ సోలార్ ఎంటర్ప్రైజెస్ ఎమ్.డి రావుల మల్లేష్ జిల్లా ఎస్పీ నర్సింహకు సుమారు 250000/-లక్షల రూపాయలు విలువ గల 350 హెల్మెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని తెలిపారు. అడగగానే సామాజిక బాధ్యతగా 350 హెల్మెట్లను అందజేసిన రావుల మల్లేష్ ను అభినందించి శాలువాతో సన్మానించారు.



# సనాతన ధర్మంతోనే లోక కల్యాణం

### ఆర్ఎస్ వి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం





**కోదాడ టౌన్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):**

లోక కల్యాణం కోసం ప్రతి ఒక్కరూ సనాతన ధర్మాన్ని పాటించాలని బలుసుపాడు గురుదమ్ ఆశ్రమం స్థాపకులు గంటెల వెంకటరమణ అన్నారు. శనివారం కోదాడ పట్టణం అర్ స్ వి ఫంక్షన్ హాల్ లో హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు డాక్టర్ జూకూరి సంజీవ్ కుమార్ అధ్యక్షతన జరిగిన హిందూ సమ్మేళనానికి ఆయన హాజరై భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. కులం అనే సంకెళ్లను తెంచుకొని, మానవీయ కోణంలో హిందువులంతా ఒక్కటిగా ముందుకు సాగాలన్నారు. ఒకరికొకరు తోడ్పడుతూ మంచిని సమాజానికి పంచాలని సూచించారు. ఐక్యమత్యమే మహాబలమని, ధర్మ రక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. సనాతన ధర్మ సూత్రాలను పాటిస్తూ సమాజ హితం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భేరి సునీత రెడ్డి, ఆర్ఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర సహకార్యవాహ ఎర్ర నర్సింగ్, కన్వీనర్ ఆవుల రంగారావు, గౌరవ అధ్యక్షులు గుండపునేని పద్మావతి నాగేశ్వరరావు కొత్త రామారావు, బస్వోజు పుల్లయ్య చారి, కాజులూరి రామకృష్ణ, అక్కిరాజు యశ్వంత్, రణబోతు వెంకటరెడ్డి, సంఘపు సాయికిరణ్, చల్లా లక్ష్మీనారాయణ, గోధుమల హనుమాచారి తదితరులు పాల్గొన్నారు.

# విషాదంలో ఉన్న కుటుంబానికి వాకిటి ఫౌండేషన్ 10వేల సహాయం



**భూదాన్ పోచంపల్లి, 18 (ప్రజాజ్యోతి):**

మండలంలోని గౌసుకొండ గ్రామంలో ఇటీవల మృతి చెందిన పాండాల శివ కుటుంబాన్ని బి ఆర్ ఎస్ గ్రామ శాఖ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు కుటుంబానికి ధైర్యం చెప్పి, భరోసా కల్పించారు. వాకిటి లక్ష్మమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ ఉపసర్పంచ్ వాకిటి బాల్ రెడ్డి, వాకిటి జంగారెడ్డి కలిసి బాధిత కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నోముల శ్రీనివాస్ రెడ్డి, మునుకుట్ల శ్రీనివాస్ గౌడ్, లింగాల మధు, పాండాల వెంకటేష్, సుమన్, మల్లేష్, వంగూరి స్వామి, కాసుల హరిప్రసాద్, కొయ్యడి బాలరాజ్, కందుకూరి సైదులు, వంగూరి యాదగిరి, దోసపాటి కృష్ణ, కందాడి లక్ష్మారెడ్డి, గోపగోని దేవానంద్, పాండాల కుమార్, స్వామి వంగూరి, పరమేష్, కృష్ణ, మహంకాళి భాను తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### మండల కార్యదర్శి వీరబోయిన రవి

పెన్‌పహాడ్, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా రైతు సంఘం మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం పెన్ పహాడ్ మండల కార్యదర్శి వీరబోయిన రవి పిలుపునిచ్చారు. శనివారం దోస పహాడ్ గ్రామంలో నిర్వహించిన రైతు సంఘం గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవి మాట్లాడుతూ

మహాసభల ఉద్దేశ్యం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, వ్యవసాయ పనిముట్లు, విత్తనాలపై సబ్సిడీలు అందించడం వంటి ప్రధాన సమస్యలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించడమే ఈ మహాసభల ప్రధాన లక్ష్యం.

ప్రతినిధుల హాజరు: జిల్లా వ్యాప్తంగా ఈ మహాసభలకు వివిధ గ్రామాల నుండి సుమారు మూడువందల మంది ప్రతినిధులు, రైతులు హాజరుకానున్నారు.

సమస్యలపై పోరాటం: ప్రభుత్వం రైతుల పట్ల అనుసరిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ, రైతు సంక్షేమం కోసం ఈ మహాసభల్లో కీలక తీర్మానాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కార్యదర్శి గోగుల సోమయ్య కొండేటి నాగరాజు. కమిటీ మధు లింగయ్య సైదులు సతీష్ సభ్యులు మరియు రైతు ప్రతినిధులు పాల్గొన్నారు. రైతులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.



# ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలి ..చండూరు మార్కెట్ చైర్మన్ నారాయణ పిలుపు



**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 18, ( ప్రజాజ్యోతి) : రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ పిలుపునిచ్చారు. శనివారం సంస్థాన్ నారాయణపురం సింగిల్విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు వ్యాపారులకు ధాన్యాన్ని అమ్ముకొని రైతులు నష్టపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని పూజ, రెవెన్యూ గిర్ధవార్ జుబేర్, సింగిల్ విండో సీఈవో బొడ్డుపల్లి శేఖర్, సర్పంచులు ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, కొర్ర లచ్చు నాయక్, లోడే రఘు గౌడ్, కరెంటు శ్రీను నాయక్, మార్కెట్ డైరెక్టర్ మెగావత్ బిక్షపతి నాయక్, కాంగ్రెస్ నాయకులు కరెంటు బిక్షపతి నాయక్, దోనూరు జయపాల్ రెడ్డి, మందుగుల బాలకృష్ణ, జక్కిడి చంద్రారెడ్డి, ఏపూరి సతీష్, నరసింప పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి పోటీ పరీక్షల మెటీరియల్ అందజేత

**విద్యార్థులు నిరుద్యోగులు, సద్వినియోగం చేసుకోవాలి**

**జనగాం గ్రంథాలయ చైర్మన్ ఆందోజు నాగభూషణం**

**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 18, ( ప్రజాజ్యోతి ) : పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు నిరుద్యోగులకు పుస్తకాల అందుబాటులో ఉన్నాయని సంస్థాన్ నారాయణపురం మండలం జనగామ గ్రామ ప్రజా కవి కాళోజీ గ్రంథాలయ కమిటీ చైర్మన్ ఆందోజు నాగభూషణం తెలిపారు. శనివారం ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ప్రభాకర్ చౌట్టి పోటీ పరీక్షల పుస్తకాలను గ్రంథాలయానికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ ఉన్నత చదువులు ఉద్యోగాల కోసం తయారయ్యే విద్యార్థులకు యువకులకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు లోడ యాదయ్య, మంచాల సైదులు, ఆందోజు వెంకటాచారి, సలీమా బేగం, స్వప్న, శశికళ తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయచట్టాలు సంక్షేమ పథకాలపై న్యాయ అవగాహన .. జిల్లా జూనియర్ సివిల్ జడ్జి అపూర్వ రవళి

**పెన్ పహాడ్ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):**

వ్యవసాయ చట్టాలు, సంక్షేమ పథకాలు న్యాయ సేవలపై మొదటి అదనపు జిల్లా జూనియర్ సివిల్ జడ్జ్ అపూర్వ రవళి అవగాహన కల్పించారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రంలో,రైతు సమాజ ప్రయోజనం కోసం వ్యవసాయ చట్టాలు, సంక్షేమ పథకాలపై న్యాయ అవగాహన కల్పించారు. సందర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి రైతు వెన్ను వెన్నుముక ఆర్థికపరమైన సమస్యల వల్ల రైతుల ఆత్మహత్యలు చేసుకోవడం పరిష్కారం కాదని అదే విధంగా ప్రభుత్వాల ద్వారా చాలా పథకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని తెలుసుకొని వాటిని అనుసరించడం ఆచరణలో పెట్టడం ద్వారా వారితో పాటు వారి కుటుంబాలు కూడా బాగుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నూకల సుదర్శన రెడ్డి, జాయింట్ సెక్రెటరీ పాసాల బాలరాజు,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పత్తిపాక రాధాకృష్ణ,డి.



ఎల్. ఎస్. ఎ నామినేటెడ్ మెంబర్ గుంటూరు మధు భారసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మీసాల శ్రీనివాస మండల తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి , ఎంపీడీవో ఏ జానయ్య,ఎం.ఏ.ఓ అనిల్ కుమార్,లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బట్టిపల్లి ప్రవీణ్ కుమార్,కే ప్రియదర్శిని, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, పారా లీగల్ వాలంటీర్స్ గజ్జల ధర్మారెడ్డి, ఒగ్గు ప్రవీణ్, మీసాల నాగయ్య, వరకాల అంజయ్య,సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే అది పెద్ద షాపింగ్ మాల్

**అక్కడ వస్తువులన్నీ గడువు మీరినవే**

**అధికారులకు పిర్యాదు చేసినా చర్యలు శూన్యం**

**రిలయన్స్ షాపింగ్ మాల్ ను సీజ్ చేయాలని ప్రజల డిమాండ్**

**వినియోగదారులుతస్మాత్ జాగ్రత్త**

**డబ్బులు ఖర్చు పెట్టి మరీ రోగాలు కొని తెచ్చుకుంటున్నారా**

**రోగాలు రావాలంటే రిలయన్స్. మార్ట్ వెళ్లాల్సిందే**

**ఎక్స్ పైరీ డేట్ కాలం చెల్లించిన వస్తువులను అమ్ముతున్న రిలయన్స్ మార్ట్**

**చిన్న పిల్లలు తాగే పాల డబ్బాలు నిత్యావసర వస్తువులు**

**కుళ్ళిపోయిన కూరగాయలు ఫ్రూట్స్ అమ్ముతున్న రిలయన్స్ మార్ట్**











భువనగిరి,ఏప్రిల్ 18(ప్రజజ్యోతి)అదొక జిల్లా కేంద్రం, అక్కడొక రిలయన్స్ సంస్థ పెద్ద షాపింగ్ మాల్, వినియోగదారులకు అక్కడ అన్ని రకాల వస్తువులు దొరుకుతాయి. అంతవరకు బాగానే ఉంది. కానీ అసలు సమస్య ఏంటంటే అక్కడ ఉన్న వస్తువులన్నీ గడువు మీరినవే ఉంటాయి. ఎంత చదువుకున్న వారైనా ఆ వస్తువులు కొనాల్సిందే, ఎవరైనా షాపింగ్ మాల్ యాజమాన్యం ను అడిగితే.. చాలా సింపుల్ గా "సారీ చూసుకోలేదు వేరేది తీసుకోండి" అంటారు. గడువు తీరిన వస్తువులను ప్రజలకు అంటగట్టి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రిలయన్స్ సంస్థ ఆగడాలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయి డబ్బులు ఖర్చు పెట్టి మరీ రోగాలు కొనాల్సిన గత్యంతరం వినియోగదారులకు పట్టింది.పాల డబ్బాలు మొదలుకొని ప్రతి వస్తువు అక్కడ గడువు మీరినవే ఉంటాయి. ఎప్రిల్ మాసంలోనే మూడు ఫిర్యాదులు వచ్చాయి. అయినా ఆ షాపింగ్ మాల్ యాజమాన్య వైఖరి మారడం లేదు.

జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు షాపింగ్ మాల్ పై చర్యలు తీసుకోవాలి యాదాద్రి భువనగిరి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు రిలయన్స్ సంస్థ షాపింగ్ మాల్ పై ఆకస్మికంగా తనిఖీ చేసి, తగిన చర్యలు తీసుకోవాలని వినియోగదారుల హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేస్తున్నారు. రిలయన్స్ సంస్థ షాపింగ్ మాల్ లో చాలా వరకు గడువు తీరిన వస్తువులను అమ్మడం, అధికారులు పట్టించుకోకపోవడం వల్ల వినియోగదారులు ఆర్థికంగా, ఆరోగ్య పరంగా నష్టపోయే ప్రమాదం ఉంది. జిల్లా ఆహార భద్రత అధికారులు, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు...



# ఆరోగ్యం, అభివృద్ధి దృష్టి - కందుల రామకోటిరెడ్డి

చింతలపాలెం ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) : మౌలిక వసతులు కల్పనే ప్రథమ లక్ష్యమని సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గదుల్లో దోమల నివారణ కోసం ప్రత్యేక శానిటైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థుల భోజన వసతి, తాగునీటి సదుపాయాలు, పరిశుభ్రత పరిస్థితులపై సంబంధిత సిబ్బందిని అడిగి



తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి భాగంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వీధుల్లో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని. గ్రామంలోని పలు ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంగాల అనంతమ్మ, సిపిఎం గ్రామ కార్యదర్శి పుల్లయ్య, షేక్ మైబెల్లి, ఎంఎల్‌హెచ్‌పి వినయ్, ఏఎన్ఎం కళ్యాణి, కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభోత్సవం.

త్రిపురారం, ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి

ఈరోజు త్రిపురారం మండలంలోని అన్ని గ్రామాలలోని అన్ని శాఖలను సమన్వయము చేస్తు మండల పరిషత్ అధికారి ఎంపీడీవో మేడం గారి ఆదేశానుసారంగా అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న చలివేంద్రం ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా ఈరోజు మన కంపసాగర్ గ్రామంలో చలివేంద్రం కేంద్రాముని



ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కొండ రమాదేవి భాస్కర్ గారు ఈ కార్యక్రమం లో ,వార్డు నెంబర్లు, గ్రామ అంగన్వాడీ టీచర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు...



# శివన్నగూడ రిజర్వాయర్ కు తీవ్ర అన్యాయం

**మీ సమస్యలను కేవలం వినడమే కాదు మీ గళమై పోరాటానికి సిద్ధం**

**మునుగోడు,దేవరకొండ నియోజకవర్గాలకు ప్రజలకు అన్యాయం**

**రిజర్వాయర్ లో నీటి లెవల్ 440 మీ నుండి 436.40 కు తగ్గించాలి**

**ఈవిల్ ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్**

మర్రిగూడ, ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి): డిండి ఎత్తిపోతలలో భాగంగా నిర్మిస్తున్న శివన్నగూడ రిజర్వాయర్ విషయంలో జరుగుతున్న మార్పులు మన భవిష్యత్తుకు ప్రశ్నార్థకం



చేస్తున్నాయని ఈవిల్ ఫౌండేషన్ ఛైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ అన్నారు. శనివారం రోజు శివన్నగూడెం ప్రాజెక్టు వద్ద కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏళ్లు చాలదా ఇంకా ఎంతకాలం ఈ నిరీక్షణ అని!!ఎదుల జలాశయం నుండి మొదట నిర్ణయించిన 436.40 మీటర్ల లెవెల్ కొనసాగిస్తేనే డిండి కాల్వకు రోజుకు 6000 క్యూసెక్కులతో 60 రోజులల్లో మనకు కావాల్సిన 30 టీఎంసీలు వస్తాయని ఆయన తెలిపారు. ఎత్తు పెంచితే రిజర్వాయర్లు నీటి లేవని 440 మీటర్లు పెంచడం వల్ల 436.40 లేవల్ నుండి 8 పంపులతో రోజుకు రెండు టీఎంసీల నీరు వట్టెం రిజర్వాయర్ పొయి డిండి కాల్వకు సహజ ప్రవాహం తగ్గుతుందని అన్నారు. జీవో ప్రకారం వట్టెం



రిజర్వాయర్ కు 1.5 టిఎంసి, డిండి కాల్వకు 0.5 టిఎంసి రావలసి ఉన్నది.డిండి కాలువకు రావలసిన 30 టీఎంసీల నీరు వచ్చిన తర్వాత ఏదుల వద్ద షట్టర్లు మూసి మొత్తం నీరు వట్టెం రిజర్వాయర్ కు పంపింగ్ చేయుటకు ఎలాంటి అభ్యంతరం ఉండదు. ఈ ప్రాజెక్టు 20 మండలాలకు జీవనధార సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగు నీరు త్రాగునీరు పరిశ్రామిక అవసరాలకు నీరు అందించడం లక్ష్యం.శివన్న గూడెం పూర్తి అయితే తద్వారా రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ను కూడా పూర్తి చేసి నారాయణపురం, చౌటుప్పల్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని ఆయన అన్నారు. రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయడం ద్వారా నారాయణపురం చౌటుప్పల్ తో పాటు ఆరుట్ల, మంచాల,ఇబ్రహీంపట్నం,రంగారెడ్డి జిల్లా కూడా లబ్ధి పొందనుందన్నారు. ఫార్మాసిటీ ఫ్యూచర్ సిటీ తో పాటు చౌటుప్పల్ లోని 4000 ఎకరాల్లో విస్తరించిన పారిశ్రామిక వాడ నీటి అవసరాలకు రాచకొండ లిఫ్టు ఇరిగేషన్ పూర్తి చేయడమే ఏకైక పరిష్కారమని వచ్చే ఏడాది 2027 డిసెంబర్ కల్లా ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని ఆయన అన్నారు.

# మహిళా రిజర్వేషన్ 33% బిల్లుపై కాంగ్రెస్ విపక్షం రానున్న రోజుల్లో మహిళామృతులు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారు

**మునుగోడు, ఏప్రిల్, 18, (ప్రజా జ్యోతి)**



మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన నిర్వహించి కాంగ్రెస్ ఇండియా కూటమి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మునుగోడు మండల పార్టీ అధ్యక్షులు పెంబల జానయ్య మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించే విధంగా నరేంద్ర మోడీ తీసుకు వచ్చిన బిల్లును ఈ రాక్షస కాంగ్రెస్ కూటమి వ్యతిరేకించడం చాలా సిగ్గుచేటని భారత దేశ 72 కోట్ల మహిళామూర్తులను అగౌరవపరచడమే కాంగ్రెస్ పార్టీ నైజం అని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మహిళా శక్తి తలుచుకుంటే కనుమరుగవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్,సీనియర్ నాయకులు కంభంపాటి నరసింహ, బొలుగురి రమేష్ మండల ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి సతీష్,సీనియర్ నాయకులు మొగుదాల శంభు, యువ మోర్చా నాయకులు జీడిమెట్ల జానీ, బొడ్డుపల్లి అంజయ్య,మండల ఉపాధ్యక్షులు చొల్లేటి బ్రహ్మచారి, మండల కార్యదర్శి దాం విష్ణు,యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఒడిగస్వామి,ఓ బి సి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నెలికంటి రమేష్ యాదవ్, మండల కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి శంకర్, మండల నాయకులు బీసం కృష్ణ,పెరుమాళ్ళ శ్రీరామ్, వేముల శ్రీరంగం పోలే వెంకటేశ్వర్లు, మార్త నవీన్ రెడ్డి, బొజ్జ రాములు,పిట్టల రాములు,కడారి నరసింహ, సంకు వెంకన్న,గుర్రం నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు




చిట్యాల ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి ప్రతినిధి): చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి సహిత దుర్గా మల్లేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఈనెల 20న నిర్వహించబడును అని గ్రామ సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ తెలిపారు. ఈనెల 18 నుండి 20 వరకు గ్రామంలో స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం వేడుకలు అట్టహాసంగా నిర్వహించబడును మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

# ప్రభుత్వ భూమి లో అక్రమ మట్టి తవ్వకాల నిలిపివేసిన తహసిల్దార్ అక్రమ మట్టి తరలిస్తున్న వాహనాలు సీజ్

చిట్యాల ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి ప్రతినిధి): నల్గొండ జిల్లా, చిట్యాల మండలంలో నేరడ గ్రామపంచాయతీ పరిధిలో గాదిరెడ్డి పల్లె లో సర్వేనెంబర్ 392 కు సంబంధించి ప్రభుత్వ భూమిలో టిప్పర్లతో అక్రమ మట్టి తరలింపు జరుగుతుండడంతో సమాచారం తెలుసుకున్న తహసిల్దార్ వెనువెంటనే స్పందించి ఆర్ఐ జానీ షరీఫ్ ను సంఘటన స్థలానికి పంపించి అక్కడ జరుగుతున్న మట్టి తరలింపును నిలిపివేసి అనుమతి పత్రాలు చూపించాలని అడగడంతో మట్టి తరలిస్తున్న దళారుల వద్ద ఎలాంటి అనుమతి పేపర్లు లేకపోవడంతో అక్కడ పనిచేస్తున్నటువంటి ఒక టిప్పర్ రెండు ఇటాచి వాహనములను సిజు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ స్థానికుల సమాచారం ప్రకారం వెంటనే సంఘటన స్థలానికి ఆర్ ఐ పంపించి వివరాలు సేకరించి మట్టి తరలింపును తక్షణమే నిలిపి వేయడం జరిగింది. ఈ మట్టి తరలింపు ఎలాంటి అనుమతి లేకుండా పది రోజుల నుంచి అక్రమంగా మట్టి తరలింపు కొనసాగిస్తున్నారని అన్నారు. వెంటనే మట్టి తరలిస్తున్న వాహనం లను సీజ్ చేసి జిల్లా మైనింగ్ ఏడికి, ఎస్ఐకి సమాచారం అందజేయడం జరిగింది. పూర్తి విచారణ చేసి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.



# రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి

## ఏఎంసి చైర్మన్ నర్ర వినోద్ మోహన్ రెడ్డి

## ఏపూర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చిట్యాల ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి ప్రతినిధి): చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలో గుండ్రాంపల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్మన్ నర్ర వినోద్ మోహన్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం అందజేస్తున్న మద్దతు ధరను పొందాలని తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతు సంక్షేమం కోసమే ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేయాలని అలాగే కొనుగోలు కేంద్రాలలో వేసవికాలంని దృష్టిలో పెట్టుకొని రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి ఏపూరు గ్రామ శాఖ అధ్యక్షుడు పాలెం కృష్ణ, ఏపూర్ మాజీ ఉప సర్పంచ్ సుర్వీ లింగస్వామి గౌడ్, మాజీ సర్పంచ్ గడకారు సైదులు,కార్యదర్శి బండ శేఖర్ రైతులు గుమ్మి వెంగళ్రెడ్డి,టేకుల నర్సిరెడ్డి కొండే వెంకటేశు కొండే లింగస్వామి,బండ



మచ్చ గిరి, బియ్యపు వెంకటేశం,సురిగి లింగస్వామి, వలిగొండ నరసింహ,మందుల కిష్టయ్య గోపగోని, మల్లయ్య బండ కిష్టయ్య మందుల వెంకటేష్ బచ్చగొని నరసింహ పంతంగి గణేష్ దేవరపల్లి శీను రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# రైతాంగ సమస్యలపై పోరాటాలు పల్లె వెంకటరెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు

**మఠంపల్లి ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**

దేశంలో,రాష్ట్రంలో ఏఐకేఎస్ ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలపై సమరసిల పోరాటాలు చేస్తుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలో జరిగిన సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకునేందుకు చేసిన పోరాటంలో సంఘం పాత్ర కీలకమైందనీ గుర్తుచేశారు.గిట్టుబాటు ధరకు చట్టం చేయాలని,స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని పార్లమెంట్లో,బయట సంఘం తరఫున పోరాటం జరుగుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను తిరిగి వివిధ రూపాల్లో తీసుకురావాలని చూస్తుందని వాటన్నింటిని వెనక్కి



కొట్టేందుకు రైతులంతా ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతుబంధు వెంటనే పూర్తిగా విడుదల చేయాలని,రెండు లక్షల రుణమాఫీ చేయాలని, ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం నాతోపాటు బోనస్ అందించాలని కోరారు.ఈ సమావేశంలో రైతు సంగం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల మురళి,గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మాలోత్ నాయక్,భూక్య పాండు నాయక్,రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు జాల తిరుపయ్య,కర్పూరపు వెంకటరెడ్డి, పోలిశెట్టి రాము,ఇరిగెల వెంకటరెడ్డి,చారి,కందుకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్ర

**మునుగోడు, ఏప్రిల్,18, (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రమాదేవి చలివేంద్రం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ఎండలు తీవ్రత ఎక్కువ ఉండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎండ తీవ్రతను తగ్గించుకోవడం కోసం తరచూ మంచినీళ్లు కొబ్బరి నీళ్ళు సీత పానీయాలు తాగి తీవ్రతను తగ్గించుకోవాలని వడ దెబ్బ బారున పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది వాడు సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# చిన్నారుల సర్వతోముఖాభివృద్ధికి అంగన్వాడి విద్య పునాది

నాంపల్లి, ఏప్రిల్,18(ప్రజా జ్యోతి):చిన్నారుల సర్వతోముఖాభివృద్ధికి అంగన్వాడి విద్య అసలైన పునాది అని సుంకిశాల అంగన్వాడీ టీచర్ యడమ సుమతమ్మ అన్నారు. శనివారం మండలంలోని సుంకిశాల అంగన్వాడీ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు ఇవ్వాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారము గర్భిణీలు, బాలింతలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి స్కూల్ లో ఇచ్చే బాలామృతం తప్పనిసరిగా పిల్లలకి ప్రతిరోజు ఇవ్వాలి. న్యూట్రీషన్ విలువలు గల ఆహారము అందరికీ అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, గ్రామ పెద్దలు, అయలు, తదితరులు పాల్గొన్నారు.



# లోక్‌సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోంది: హరీశ్ రావు

**జగిత్యాల,**

: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయి ఎలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాటలు ఆత్మగౌరవాన్ని దెబ్బ తీశాయని వ్యాఖ్యానించారు. బీజేపీ ఎంపీని కిషన్ రెడ్డి వెనుకేసుకొస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్ – పాక్ విభజనతో తెలంగాణను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్పు మాట్లాడితే.. క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. తేజస్వి సూర్య మూతి పగిలే సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచారన్నారు. మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో ఎందుకు ముడి పెట్టారని ప్రశ్నించారు. మెజారిటీ లేకున్నా బిల్లు పెడతారా అని నిలదీస్తూ.. రాజకీయం కోసమే బిల్లు ప్రవేశపెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు.

# ఆ బిల్లును ఓడించినందుకు ప్రియాంకకు సీఎం రేవంత్ ధన్యవాదాలు

**న్యూఢిల్లీ/హైదరాబాద్**

వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు(శనివారం) ఉదయం సమావేశమయ్యారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ఓడించినందుకు ప్రియాంకకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వెనుక ఉన్న అసలు విషయాలను ప్రియాంక గాంధీ బయటపెట్టారని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల తరఫున రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ధన్యవాదాలు తెలియజేశారు. 'దక్షిణాది రాష్ట్రాలను ఏకీకృతం చేయడంలో నా కృషిని ప్రియాంక గాంధీ అభినందించారు' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఢిల్లీలో బిజీబిజీగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామితో సమావేశమయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. హైడ్రోజన్ టెక్నాలజీతో గ్రీన్ స్టీల్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. పాత వాహనాల స్క్రాప్‌తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమను తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర పారిశ్రామిక విజన్ డాక్యుమెంట్‌ను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా ఈవీ బ్యాటరీ తయారీ కేంద్రం ఏర్పాటుకు విన్నవించారు.

# రైస్ మిల్లర్లు పూర్తి సహకారం అందించాలి

**రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా లేని విధంగా రైతులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది**

**రైతుబంధు, రైతు బీమా తో పాటు, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది**

**ధాన్యం కొనుగోలులో ఎట్టి పరిస్థితులలో రైతుని ఇబ్బంది పెట్టడానికి వీలు లేదు**

**రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి**

**కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లు, రైతు సంఘాల ప్రతినిధులు, ధాన్యం సేకరణ అధికారులతో సమీక్ష**

**నల్గొండ ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

రబీ ధాన్యం సేకరణ మార్గదర్శకాలను పాటించడంలో రైస్ మిల్లర్లు పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లు, రైతు సంఘాల ప్రతినిధులు, ధాన్యం సేకరణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా లేని విధంగా రైతులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, రైతుబంధు, రైతు బీమా తో పాటు, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని, అందువల్ల ధాన్యం కొనుగోలులో ఎట్టి పరిస్థితులలో రైతుని ఇబ్బంది పెట్టడానికి వీలు లేదని అన్నారు . అధికారులు, ప్రజా ప్రతినిధులు, మిల్లర్లు అందరూ రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎఫ్ సి ఐ నిబంధనల ప్రకారమే ధాన్యం కొనుగోలు నిర్వహించడం జరుగుతున్నదని, అయితే రైతుకు, మిల్లర్లకు ఎలాంటి సంబంధం ఉండదని, కొనుగోలు కేంద్రానికి రైతుకు మాత్రమే సంబంధం ఉంటుందని, ఈ విషయంలో రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకూడదని కోరారు. తాలు, తరుగు వంటి సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల ద్వారా చర్చించి పరిష్కరించుకోవాలని ఆయన మిల్లర్ల కు సూచించారు. ధాన్యం సేకరణ కేవలం సీజన్లో మాత్రమే ఉంటుందని, ఇది అందరి బాధ్యత అని, ధాన్యం కొనుగోలు జరిగినన్ని రోజులు అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. రైస్ మిల్లర్లకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. రైతులు కూడా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు. హరిత విప్లవం తర్వాత పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నందున ప్రతి సంవత్సరం సమస్యలు పెరుగుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులు సంప్రదాయ పంటల వైపు మల్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒకప్పుడు నల్గొండ జిల్లాలో 4 లక్షలు ఎకరాలలో బత్తాయి పండించగా, అది ఇప్పుడు 40 వేల ఎకరాలకు పడిపోయిందని, తిరిగి బత్తాయి పండించాలని, రైతులు సంఘటితంగా ఉండేందుకు రైతు ఉత్పాదక సంస్థలను ఏర్పాటు చేయాలని, రైతు ఎప్పుడు ఒంటరివాడిగా ఉండకూడదని అన్నారు. రైతాంగం కష్టాలలో ఉన్నప్పుడు వారి కష్టాలను దూరం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఇందుకు అందరూ కృషి చేయాలన్నారు. ధాన్యం సేకరణలో రైతులు, అధికారులు, మిల్లర్ల మధ్య సమన్వయం ఉండాలని, అధికారులు వంతుల వారిగా క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. మిల్లర్లకు సంబంధించిన బాయిల్డ్ రైస్ సమస్య, ఇతర సమస్యలన్నింటిని రాష్ట్రస్థాయిలో చర్చించి అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,, రైతు కమిషన్ మెంబర్ సెక్రెటరీ గోపాల్ మాట్లాడారు. సమావేశం ప్రారంభమైన వెంటనే రెవెన్యూ. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఈ యసంగి లో 5,58,000 ఎకరాలలో వరి పంట సాగు చేయడం జరిగిందని, ఇందులో 3,80,000 ఎకరాలలో దొడ్డు ధాన్యం, లక్ష 70 వేల ఎకరాలలో సన్న ధాన్యం సాగు చేశారని, మొత్తం 14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్ కు వస్తుందని అంచనా వేయడం జరిగిందని, ఇందుకుగాను జిల్లా వ్యాప్తంగా 439 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామని, గత సంవత్సరంతో పోలిస్తే 136 కేంద్రాలు అధికంగా ప్రతిపాదించామని, ఇప్పటివరకు 330 కేంద్రాలు ప్రారంభించి 50 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు అయిన వెల్లడించారు. మిల్లర్లు సమస్య వల్ల అన్లోడ్ కొంచెం ఆలస్యమైందని, శుక్రవారం చర్చల అనంతరం ఈ సమస్య పరిష్కారం అయిందని, ఇక అన్లోడ్ వేగవంతం అయ్యేందుకు ఆస్కారం ఉన్నట్టు ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలన్ని కల్పించామని, అవసరమైన లారీలను కూడా ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. అనంతరం చైర్మన్ కోదండ రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ధాన్యం సేకరణలో ఎవరు రైతులను ఇబ్బంది పెట్టకూడదు అన్నది తమ ఉద్దేశమని, అందువల్ల ప్రతి ఒక్కరూ రైతుకు సహకరించి సజావుగా ధాన్యం సేకరణ జరిగేలా చూడాలని కోరారు. అంతకుముందు చైర్మన్ సమీక్ష నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రాగా జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ చైర్మన్ కు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు పై చర్చించారు. ప్రభుత్వం ధాన్యం సేకరణ విషయంలో జారీచేసిన నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తే భవిష్యత్తులో రైతుకు మేలు కలుగుతుందని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మిల్లర్లకు సంబంధం లేకుండా చూసుకోవాలని, తరుగు, తేమ పేరిట రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం



కొనుగోలు కేంద్రంలోనే నిర్ణయం తీసుకోవాలని చైర్మన్ చెప్పారు. ఈ సందర్భంగా చైర్మన్ భూభారతి పెండింగ్ దరఖాస్తులు, సాదా బైనామాల వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ మార్చి 15 వరకు భూభారతి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించామని మాత్రమే ఉన్నాయని సాదా బై నామ కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఆదర్శ రైతు రామిరెడ్డి ,రైస్ మిల్లర్ల సంఘం మిర్యాలగూడ కార్యదర్శి శ్రీనివాస్, నల్గొండ కార్యదర్శి భద్రాద్రి రాములు, మిల్లర్ల సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

